క్లుప్తంగా

ఘనంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం



కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామం లోని శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పెద్ద రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారులు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రథాన్ని లాగి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. పురవీధుల గుండా రథోత్సవం సాగగా భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు లక్ష్మణాచార్యులు, హరీషాచార్యులు పాల్గొన్నారు.

విధుల్లో ఇద్దరు జేపీఎస్‌ల చేరిక

దామెర : ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో ఇద్దరు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్) విధుల్లో చేరారు. ఈ విషయాన్ని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. జేపీఎస్‌లు కొద్దిరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్న విషయం తెలిసిందే. కాగా విధుల్లో చేరకుంటే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించగా మండలంలోని ముస్త్యాలపల్లి, వెంకటాపూర్ కార్యదర్శులు ధర్మారెడ్డి, సందీప్ విధుల్లో చేరినట్లు ఎంపీడీఓ తెలిపారు.

స్వీపర్ కుటుంబానికి ఉపాధ్యాయుల చేయూత



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్, నైట్ వాచ్‌మెన్, స్వీపర్‌గా విధులు నిర్వర్తించిన మంద మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆ పాఠశాలలో 2018 నుంచి 2021 వరకు పని చేసిన ఉపాధ్యాయులు రూ.8 వేలు సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కుమారస్వామి, చంద్రయ్య, ఇషాక్‌అలీ మల్లయ్య భార్య సారమ్మను మంగళవారం కలిసి పరామర్శించారు. అనంతరం నగదు అందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కోగిల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మాలధారుల పాదయాత్ర



ధర్మసాగర్ : మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు మాల ధారణ చేసి 41 రోజులు గడచిన సందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టుకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా కొండగట్టుకు బయల్దేరి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వాములు పుట్ట చంద్రు, మడికంటి సాయిబాలు, మాచర్ల రాజు, అన్నం రాకేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఈటల పరామర్శ



కమలాపూర్ : మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన గోనె మురళీ సోమవారం మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మంగళవారం పరామర్శించారు. తొలుత మురళీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీ కుటుంబీకులను ఓదార్చారు. మురళీ మృతి బాధాకరమన్నారు. అంతిమ యాత్రలో పాల్గొని ధైర్యం కల్పించారు.

పేద కుటుంబానికి కుట్టుమిషన్ అందజేత

కాజీపేట: కాజీపేట ప్రశాంత్‌నగర్‌కు చెందిన పావనికి ఎఫ్‌బీహెచ్‌హెచ్‌ఎస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో కాలనీవాసులు మంగళవారం కుట్టుమిషన్‌ను అందచేశారు. పావని భర్త సైదులు ఇటీవల కాళ్లు చచ్చుబడిపోయి ఇంటికే పరిమితమైపోయాడు. ఈ క్రమంలో కాలనీ మహిళలు ఉపాధి కల్పించేలా పావనికి కుట్టు మిషన్ ఇప్పించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు బొల్లం విజయ, వాణి, లత, మంజుల, విన్య, రమ, కుమారి పాల్గొన్నారు.


బి.సంజన


సీహెచ్.వందన


దివ్య


దీపిక


శ్వేత


మధుబాల

ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చాటారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు, స్పెషల్ ఆఫీసర్లు వివరాలు వెల్లడించారు. ఎంజేపీ కళాశాలలకు సంబంధించి ఐనవోలు మండలానికి చెందిన బండి రిషిత (బీపీసీ)లో 435 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే స్టేట్, మండల టాపర్‌గా కమలాపూర్ మండలానికి చెందిన చేరాల సిరి సహస్ర నిలిచింది.

–సాక్షి నెట్‌వర్క్


సవిత


శ్రావణి


తేజస్విని


చేరాల సిరి సహస్ర


ఎం.వర్షిత


వైష్ణవి


గీతశ్రీ


బండి రిషిత

ఆత్మకూరు : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని గూడెప్పాడ్ సమీపంలోని పెద్దాపూర్ ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు హవా కొనసాగించారు. ఎంపీసీలో బి.సంజన 984 మార్కులు, బీపీసీలో సీహెచ్.వందన 978 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్టెల్లా తెలిపారు. జిల్లాలో టాపర్లుగా నిలిచిన సంజన, వందనలను ప్రిన్సిపాల్ స్టెల్లా, అధ్యాపకులు అభినందించారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటి ప్రభంజన సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఎస్.మధుబాల 958 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా కే.నవిత 957, శ్రావణి 948 మార్కులు సాధించారు. ఎంపీసీలో దివ్య 965, దీపిక 955, శ్వేత 953 మార్కులు సాధించగా మరో 15 మంది విద్యార్థులు 900కుపైగా మార్కులు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ మాధవి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో వైష్ణవి 397, మార్కులు సాధించగా ఎంపీసీలో అనూష 419, తేజస్విని 414 మార్కులు సాధించారని ఎస్ఓ వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఉపాధ్యాయులు అభినందించారు.

కమలాపూర్ : స్థానిక ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చాటారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి చేరాల సిరి సహస్ర (ఎంపీసీ)లో 988, కె.స్వర్ణశ్రీ (బీపీసీ) 937 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పి.శ్రావణి (బీపీసీ) 413, కె.నందిని (ఎంపీసీ) 391 మార్కులు పొందారు. తెలంగాణ మోడల్ స్కూల్ నుంచి ద్వితీయ సంవత్సరం ఎం.వర్షిత (బీపీసీ) 986, నేహా అంజుమ్ (సీఈసీ) 932, కె.అనూష (ఎంపీసీ) 911 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో సీహెచ్.శృతిక (ఎంపీసీ) 453, ఎ.మధుమిత 439 (సీఈసీ), బి.సృజన (బీపీసీ) 382 మార్కులు పొందారు. మహాత్మ జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో ఏ.వివేక్ (ఎంపీసీ) 970, వై.దుర్గాప్రసాద్ (హెచ్ఈసీ) 960, బి.విష్ణు (బీపీసీ) 945, కె.సిద్దార్థ (సీఈసీ) 941 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో కె.స్వామి (సీఈసీ) 479, భూక్య రాహుల్ (ఎంపీసీ) 430, రంజిత్‌కుమార్ (బీపీసీ) 417, జి.నాగరాజు (హెచ్ఈసీ) 366 మార్కులు పొందారు. ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నుంచి ప్రథమ సంవత్సరంలో పి.రమ్యశ్రీ (ఎంపీసీ) 461, జి.కీర్తన (బీపీసీ) 396 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరంలో శశివర్ధన్ (సీఈసీ) 871 మార్కులు, గూడూరి వాణి (బీపీసీ) 847 బి.మానేష్ (ఎంపీసీ) 640 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఎల్కతుర్తి : స్థానిక గురుకుల బాలికల కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 86, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో రేనుకుంట్ల ప్రీతి (ఎంపీసీ) 928 మార్కులు, ఏ.కుమారి (బీపీసీ)లో 953 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. రేణుకుంట్ల శ్రావ్య 920 (ఎంపీసీ), సవిత 951 (బీపీసీ) మార్కులు సాధించి రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రథమ సంవత్సరంలో జాజుల వెరీనిక (ఎంపీసీ) 435, సింధు (బీపీసీ) 407, బొమ్మకంటి మమత 398 మార్కులు సాధించారు. మోడల్ పాఠశాల సెకండియర్ విద్యార్థి పోలు అభినయ్ (ఎంపీసీ) 920, మండ మనోజ్ఞ (బీపీసీ) 942, అశ్విత (సీఈసీ) 948 సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 47, ద్వితీయ సంవత్సరంలో 56 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ బయ్య సునీత వివరించారు.

దామెర : మండలంలోని ఓగ్లాపూర్ సమీపంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈసీ ద్వితీయ సంవత్సరంలో 12, ప్రథమ సంవత్సరంలో 20 మంది పరీక్ష రాసి ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ గురుకుల కళాశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

ఐనవోలు : ఇంటర్ ఫలితాల్లో మండలంలోని కేజీబీవీలో 31 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు స్పెషల్ ఆఫీసర్ కోటగిరి సునీత తెలిపారు. రెండో సంవత్సరంలో 26 మందికి 8 మంది, మొదటి సంవత్సరానికి సంబంధించి 26 మందికి 11 మంది ఉత్తీర్ణత సాధించారని ఆమె వివరించారు. రెండో సంవత్సరం బైపీసీలో కే.వైష్ణవి 923, ఎల్.అను 893, జీ.పూజిత 835, జే.హరిచందన 822, ఎంపీసీలో బీ.శ్రీజ 774 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం బీపీసీలో ఈ.సుష్మిత 369, టీ.ప్రవళిక 355, బీ.మౌనిక 346, ఎంపీసీలో ఆర్.గీతశ్రీకి 442 మార్కులు పొందినట్లు చెప్పారు.

మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలి

పరకాల : దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు మడికొండ శ్రీను ఆకాంక్షించారు. దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించిన గోపాల కృష్ణ గోఖలే జయంతి, దుర్గాబాయి దేశ్‌ముఖ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీను మాట్లాడారు. మహనీయుల స్ఫూర్తి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో దళితబంధు కమిటీ కన్వీనర్ సోదా రామకృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్ పంచగిరి శ్రీను, బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతిరెడ్డి, మార్క రఘుపతిగౌడ్, పసుల రమేష్, నల్లెల అనిల్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

‘మిషన్ వాత్సల్య’తో సామాజిక స్వాంతన

శాయంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకంతో అనాథ బాలలకు సామాజిక స్వాంతన లభిస్తుందని స్థానిక సర్పంచ్ కందగట్ల రవి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మిషన్ వాత్సల్య పథకం కోసం గ్రామ పంచాయతీ పరిధిలోని 24 మంది అనాథ పిల్లలు దరఖాస్తు చేసుకోగా దరఖాస్తులను కమిటీ పరిశీలించి తీర్మానం చేసింది. అర్హులైన అనాథ పిల్లల వివరాలను జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని సూచించారు. ఎంపికైన బాలలకు నెలకు రూ.4 వేల ఆర్థికసాయం అందుతుందని చెప్పారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, అంగన్‌వాడీ టీచర్లు జోత్స్న, రత్నమాల, శ్వేత, రమ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ కందకట్ల రవి

వైద్య పరీక్షల రిపోర్టులు అందజేత...

గత నెలలో లేబర్ కార్డు కలిగిన కార్మికులకు నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన రిపోర్టులు రాగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవి వారికి అందజేశారు. కార్యక్రమంలో సీఎస్సీ హెల్త్ కేర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జాహిద్, సీసీ అఫ్రోజ్ ఖాన్, ల్యాబ్ టెక్నీషియన్లు బుచ్చిబాబు, అనీష్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని ప్రజలకు అందించాలి

శాయంపేట : దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ చలమల్ల రాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం అమరేందర్ మాట్లాడారు. రాజ్యాంగంపై ప్రజలందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి అశోక్, ప్రగతి సింగారం గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్, నాయకులు సతీష్, రాజు, మహేందర్, నాగరాజు, రవి రూప, మానస, సుమలత, మమత తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న అమరేందర్

జీఓ నంబర్ 51ని రద్దు చేయాలి

దామెర : జీఓ నంబర్ 51ని రద్దు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక స్టేటస్ ప్రకటించాలని జీపీ సిబ్బంది సంఘం మండల ఉపాధ్యక్షుడు గోవిందు ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాదారపు బొబ్బిలి, కోశాధికారి యజ్జం సురేష్, కారోబార్లు మైల కుమారస్వామి, జిల్లపెల్లి రవీందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.


సమ్మె చేస్తున్న కారోబార్లు, సిబ్బంది

ఘనంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్‌లో రేణుకా ఎల్లమ్మకు గౌడ కులస్తులు మంగళవారం ఘనంగా బోనాలు సమర్పించారు. తొలుత గౌడ కుల మహిళలు డప్పుచప్పుళ్ల నడుమ నెత్తిపై బోనాలు ఎత్తుకుని ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నడికూడ : పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ మూడేళ్లకే పూర్తి చేసినా నిబంధనలను తుంగలో తొక్కి మరో ఏడాది పొడిగించినా సర్వీస్ పూర్తి చేసిన వారిని రెగ్యులరైజ్ చేయకపోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు.

‘బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి’

శాయంపేట : భారత మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన భారత రెజ్లర్ల సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని రెజ్లింగ్ స్టేట్ లెవల్ క్రీడాకారుడు దామెరకొండ కొముర‌య్య మంగళవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రెజ్లర్లు ఢిల్లీలో ఏప్రిల్ 23 నుంచి ధర్నా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

సెల్‌ఫోన్ అప్పగింత



ఐనవోలు : పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి పోలీసులు మంగళవారం అందజేశారు. ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపిన వివరాలిలా.. మండలంలోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన దామెరుప్పుల హరికృష్ణ 5 రోజుల క్రితం సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఎంత వెతికినా సెల్‌ఫోన్ దొరక్కపోవడంతో బాధితుడు ఐనవోలు పోలీసులను సోమవారం ఆశ్రయించాడు. దీంతో పోలీసులు సదరు వివరాలను ఇటీవల పోలీస్ శాఖ విడుదల చేసిన యాప్‌లో నమోదు చేశారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ టెక్నాలజీని వినియోగించి సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి మంగళవారం బాధితుడికి అప్పగించారు. నూతన టెక్నాలజీ ద్వారా త్వరగా ఫోన్‌ను గుర్తించి తనకు అప్పగించినందుకు హరికృష్ణ హర్షం వ్యక్తం చేశాడు. పోయిన సెల్‌ఫోన్లను గుర్తించడానికి యాప్ ఉపయోగపడుతోందని ఎస్సై చెప్పారు.

అతి పెద్ద చర్చి.. అభినందనీయం

● ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల

ధర్మసాగర్ : మండలంలోని కరుణాపురంలో ఆసియా ఖండంలోనే అతి పెద్ద చర్చి నిర్మించటం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కరుణాపురంలో ఇటీవల నిర్మించిన క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని ప్రతిష్ఠ ఉత్సవాల ముగింపు వేడుకలకు వినయ్‌భాస్కర్, ఈటెల రాజేందర్, రాజేందర్‌రెడ్డి మంగళవారం వేర్వేరుగా సందర్శించి మాట్లాడారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద మొదటి చర్చి నిర్మాణానికి వివిధ దేశాల నుంచి సామగ్రిని తీసుకొచ్చి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారని హర్షం వ్యక్తం చేశారు. భక్తులను ఏసు మార్గంలో నడిపిస్తూ సామాజిక సేవలు నిర్వహిస్తున్న డాక్టర్ పాల్సన్ రాజ్, డాక్టర్ గోపు జయప్రకాష్‌ల కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నార్లగిరి రమేష్, గబ్బెట శ్రీనివాస్, కుమ్మరి రాజ్ కుమార్, ప్రణయ్ మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పందిళ్ల అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నమిండ్ల శ్రీనివాస్, గంగారపు అమృతరావు, బీజేపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, సుభాష్, పాస్టర్ రవిపాల్, సంగాల డేవిడ్, ప్రశాంత్, గబ్బెట కరుణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని గూడెప్పాడ్‌లోని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను రైతు పక్షపాతిగా అభివర్ణించారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు దళారీలను ఆశ్రయించొద్దని చెప్పారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే సరైన ధర లభిస్తుందని స్పష్టం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ బొల్లబోయిన రాధ రవియాదవ్, ఇన్‌చార్జ్ కార్యదర్శి సురేఖ, సర్పంచ్ బీరం శ్రీలత, బీఆర్ఎస్ నాయకులు కక్కెర్ల రాజు, బొల్లోజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ధర్మారెడ్డి

తాగునీటి ఎద్దడి నివారణ కీలకం

● మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ

పరకాల : వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణ కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ సోద అనిత రామకృష్ణ స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాలో అంతరాయం తలెత్తకుండా ఇంజనీరింగ్ విభాగం అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆమె హితవు పలికారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పట్టణాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. పట్టణ సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. తొలుత వివిధ అభివృద్ధి, కార్యాలయ నిర్వహణ పనులకు సంబంధించిన 25 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ వంశీకృష్ణ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ టీపీఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ

‘సీఎం కప్’కు ఏర్పాట్లు చేయండి


దామెర : మాట్లాడుతున్న ఎంపీపీ శంకర్

దామెర : ఈనెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్న సీఎం కప్–2023 క్రీడల మండల స్థాయి పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఎంపీపీ కాగితాల శంకర్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు. సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 15 నుంచి 35 ఏళ్ల వరకు వయస్కులైన వారు క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎం డీ.రియాజుద్దీన్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్సై రాజు, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, పసరగొండ సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య, ఎమ్మార్సీ రాజు పాల్గొన్నారు.


ఐనవోలు : మాట్లాడుతున్న ఎంపీపీ మధుమతి

15 నుంచి మండల స్థాయి క్రీడలు

ఐనవోలు : సీఎం కప్ కోసం ఈనెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీపీ మార్నేని మధుమతి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ మధుమతి అధ్యక్షతన సీఎం కప్–2023కి సంబంధించి మండల స్థాయి కమిటీతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను స్థానిక క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తామని చెప్పారు. 15 నుంచి 36 ఏళ్ల వరకు వయస్కులై ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈనెల 12 నాటికి ఆయా పంచాయతీల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీడీఓ వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, ఎస్సై గుగులోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

ఆత్మకూరు : కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్తూరి శ్రీనివాస్ విమర్శించారు. మండల కేంద్రంలో పారిశుద్య కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం ఐదో రోజుకు చేరుకోగా శ్రీనివాస్ ఆధ్వర్యంలోని ఆ పార్టీ బృందం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. పారిశుద్య కార్మికులకు కనీస వేతనం రూ.20 వేల చొప్పున ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మధుసూదన్, కుమార్, మహేందర్, తరుణ్, కార్మికులు నరేష్, బాబు, నర్సింహస్వామి, సదానందం, సారంగం, పద్మ, ప్రసన్న, పూల, రమ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎల్తూరి శ్రీనివాస్